9వ పాఠం మే 22-28

# నిబంధనకు గురుతు

## సబ్బాతు మధ్యాహ్నము : మే 22

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 2:2,3; నిర్గమ 20:11; నిర్గమ 16; హెబ్రీ 4:1-4; నిర్గమ 31:12-17; ద్వితియో 5:14.**

**కంఠతవచనం : "ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినము నాచరింపవలెను" (నిర్గమ 31:16).**

ఒక మేకును గట్టిగా కొట్టినపుడు "థ్వక్" అనే శబ్దము వచ్చినట్లు ఏడవ దినాచారము క్రమము తప్పకుండా ప్రతి వారము మన యొద్దకు తిరిగి వచ్చి సమస్తమునకు పునాదియైన, సృష్టికర్తయైన దేవునితో మనలను తిరిగి కలుపుతుంది. మనము చాలా పని గలిగి ఇటు అటు పరుగెడుతూ డబ్బును ఖర్చు పెడుతూ, డబ్బును సంపాదిస్తూ అన్ని చోట్ల తిరుగుతూ ఉన్న సమయములో 'థ్వక్' మని విశ్రాంతి దినము తిరిగి వస్తుంది.

నిరంతరమైన తెంపులేని క్రమముతో ఎటువంటి మినహాయింపు లేకుండా విశ్రాంతి దినము మౌనముగా భూమి మరియు దిగంతము పైకి మరియు మన జీవితములో ఏర్పడే మలుపులోనికి చేరుకుంటుంది. ప్రతి బీట, ప్రతి పగులు సృష్టికర్తకే చెందినవని అది మనకు గుర్తు చేస్తుంది. ఆ సృష్టికర్తే ఆదియందు "ఆకాశమును, భూమిని, వాటిలోని సమస్తమును సృజించెననియు మనలను ఇక్కడ ఆయనే ఉంచెననియు, అది గుర్తు చేస్తుంది. సమస్తమును దేవుడే సృజించాడు అని చాటి చెప్పే క్రైస్తవ విశ్వాస సూత్రమునకు అది పునాది అనియు నిరాక్షేపణీయమైన, నమ్రత గల గురుతైయున్నది.

ఈ వారము మన పాఠము ద్వారా సీనాయి నిబంధన యొక్క పూర్వపర సందర్భముగా ఈ గురుతును గూర్చి అధ్యయనము చేయబోవుచున్నాము.

## ఈ వారం పాఠములోని ముఖ్యాంశములు :

**విశ్రాంతి దినమునకు ఆరంభములు ఎక్కడున్నవి? సీనాయికి ముందే విశ్రాంతి దినము ఉనికిలో ఉన్నదని నిరూపించుటకు సాక్ష్యము ఏమిటి? నిబంధనకు గురుతుగా విశ్రాంతిదినము ఎందువలన తగినదైయున్నది?**

– మే 29, సబ్బాతుదినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మే 23

## ఆరంభములు

తరచుగా మనము "పురాతన యూదయ విశ్రాంతి దినము" అనే మాటలు వింటుంటాము. అయితే యూదయ ప్రజలు ఉనికిలోకి రాకముందే విశ్రాంతి దినము ఉనికిలో ఉందని పరిశుద్ధ లేఖనాలు స్పష్టముగా తెలియజేయుచున్నవి. దాని ఆరంభము సృష్టివారములోనే ఉన్నది.

**ఆది 2:2,3 మరియు నిర్గమ 20:11 చూడుడి. విశ్రాంతిదినము యొక్క ఆరంభమును గూర్చి స్పష్టముగా ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

-----------------------------------------------

-----------------------------------------------

ఆది 2:2,3 ఏడవ దినమును విశ్రాంతి దినమని నేరుగా గుర్తించలేదు. "ఆయన ఏడవ దినమున విశ్రమించెను" ఆది 2:2లో అని ఉన్నది. అయితే మొదటి సారిగ నిర్గమ 16:26, 29లో ఏడవదినమున విశ్రాంతి దినమున అది గుర్తింపు పొందినది "విశ్రమించెను" అనే మాట హీబ్రూ భాషలో షబత్. సబ్బాతు, హీబ్రూ భాషలో షబ్బత్ అనే నామ వాచకమునకు దగ్గరగా ఉన్నది. సబ్బాతు అనే మాట ఆది 2:2,3లో వాడబడలేదు గాని, దానిని వ్రాసిన గ్రంథకర్త దేవుడు ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధ పరచెను. అనే భావమును కలిగియుండుట వలన ఏడవదినము (సబ్బాతుగా) ఆశీర్వదించబడినది" జి. ఎఫ్ వాటర్‌మాన్, ది జోండర్ వాన్ బొమ్మల ఎన్ సైక్లోపీడియా బైబిలు (గ్రాండ్ రాపిడ్సు ఎమ్ ఐ జోండర్ వాన్ పబ్లిషింగ్ హౌస్ 1975) సంపు 5 పుట 183. మానవ జాతియంతటికి, దీవెనకరమైన దినముగా విశ్రాంతి దినము వుండుటకు వీలుగా దేవుని చేత స్థాపించబడెను అని స్పష్టముగా ఆది 2:2,3 తెలియపరుస్తూ దాని యొక్క ఆరంభము దేవుని ద్వారానే జరిగినట్లు ధృవీకరించుచున్నది.

మార్కు 2:27 చదువుడి. మనుష్యుని కొరకే విశ్రాంతి దినము నియమింపబడెను అని యేసు చెప్పుట ద్వారా అది కేవలం యూదులకు మాత్రమే లేదనియు, అది మానవ జాతియంతటికి చెందుతుందని మనుష్యుడు అనే మాట యొక్క భావము ద్వారా తెలుసుకొనవచ్చును.

**ఏడవ దినమున దేవుడు తానే స్వయముగా ఎందుకు విశ్రమించెను? విశ్రాంతి ఆయనకు అవసరమా? ఆయన విశ్రమించుట ద్వారా ఏ ఇతర లక్ష్యం అందులో నెరవేరినది?**

-----------------------------------------------

-----------------------------------------------

కొంతమంది వ్యాఖ్యాతలు సమస్తమును సృష్టించిన తరువాత, దేవునికి భౌతిక

విశ్రాంతి అవసరమైనదనే ఆలోచన వ్యక్తపర్చినప్పటికి మానవ జాతి యంతటికి విశ్రాంతి అవసరమని తలంచి దేవుడే దైవికమైన మాదిరిగా విశ్రాంతి దినమును స్థాపించుటలో అదే ఆయన యొక్క నిజమైన లక్ష్యమైయుంటుంది. ప్రముఖ వేదాంతియైన కార్ల్ బర్తు ఈ విధముగా అన్నాడు "సృష్టిని ముగించిన తరువాత దేవుడు తీసుకొనిన విశ్రాంతి, కృపా నిబంధనలో ఒక భాగమైయున్నదనియు మరియు దానిలో మానవ జాతి కూడా ఆయనతో విశ్రాంతి తీసుకోమని వారిని ఆయన ఆహ్వానించియున్నాడు" చర్చిడోగ్మాటిక్సు ఎడిన్ బర్గ్, స్కాట్లండు, టి అండ్ టి క్లార్కు లిమిటెడ్ 1958 సంపుటి 3, పుట 98.

దేవుడు పురుషుని మరియు స్త్రీని సృజించిన తరువాత విశ్రాంతిలో సహవాసము పొందుటకు ప్రేమతో ఆయన వారిని పిలిచెను. ఆ విశ్రాంతి మరియు ఆ సహవాసము శాశ్వతముగా నిలిచియుండాలని దేవుని ఉద్దేశము. పాపము ప్రవేశించిన తరువాత రక్షకునితో మానవ జాతి ప్రతి వారము కలుసుకునే విధముగా విశ్రాంతి దినమును వారికి అనుగ్రహించెను.

**విశ్రాంతి దినమును ఆచరించుట ద్వారా దేవునితో బాంధవ్యము ఏవిధంగా మేలుకరమైనదని నిన్ను ఎవరైనా ప్రశ్నిస్తే నీ జవాబు ఏమైయుంటుంది?**

**సోమవారం** **మే 24**

## సీనాయికి ముందు విశ్రాంతి దినము

**"అందుకు అతడు యెహోవా చెప్పిన మాట యిది. రేపు విశ్రాంతి దినము అది యెహోవాకు పరిశుద్ధమైన విశ్రాంతి దినము. మీరు కాల్చుకొనవలసినది కాల్చుకొనుడి. మీరు వండుకొనవలసినది వండుకొనుడి. ఉదయము వరకు మిగిలినదంతయు మీ కొరకు ఉంచుకొనుడని వారితో చెప్పెను" నిర్గమ 16:23**

నిర్గమ 16ను జాగ్రత్తగా పరిశీలించిన యెడల సీనాయికి ముందు అరణ్యములో ఇశ్రాయేలీయులకు సమకూర్చిన మన్నాకు సంబంధించిన వివరాలను చూడగలము.

1. ఒక దినమునకు సరిపడినంత మన్నాను మాత్రమే సేకరించుకోవాలి. అయితే ఆరవ దినమున ప్రతి రోజు కన్నా రెట్టింపు మన్నాను ప్రోగు చేసుకోవాలి.

2. విశ్రాంతి దినాన (సబ్బాతుదినమున) మన్నాను కురిపించలేదు.

3. ఆరవ దినమున అదనముగా సేకరించిన మన్నా విశ్రాంతి దినము కొరకు భద్రపర్చబడినపుడు వేరే దినమున చెడిపోయినట్లు ఆరవ దినమున సేకరించినది పాడైపోకుండా ఉండేది.

**సీనాయి యొద్ద పది ఆజ్ఞలు ఇవ్వబడకముందు, విశ్రాంతి దినమునకున్న పరిశుద్ధతను గూర్చి ఈ వృత్తాంతము ఏమి బహిరంగపర్చింది? (నిర్గమ 16:23-28).**

---

---

"ఏడవ దినముతో సబ్బాతు దినమును సమానము చేసి, దేవుడు ఆ సబ్బాతును ఇశ్రాయేలీయులకు విశ్రాంతి దినముగా ఇచ్చుట చేత దేవుడు ఆజ్ఞాపించిన దానిని బట్టి వారు ఏడవ దినాన విశ్రమించుట వలన సీనాయికి ముందే పురాతన కాలములోనే సృష్టి చేసిన సమయములోనే విశ్రాంతి దిన వ్యవస్థ స్థాపించబడియుందని దానికి సంబంధించిన విషయాలన్నీ సూచించుచున్నవి" – జి.ఎస్.వాటర్‌మేన్, ది జోండర్ వేన్, పిక్టోరియల్, ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ది బైబిలు (గ్రాండ్ రాపిడ్సు; ఎమ్ఐ; జోండర వేన్ పబ్లిషింగ్ హౌస్(1975) సంపుటి 5, పుట 184

1. విశ్రాంతి దినమునకు సిద్ధపాటు దినమేది?
2. వారములో ఏరోజు విశ్రాంతిదినము?
3. విశ్రాంతి దినము ఎక్కడ నుండి వచ్చినది?
4. విశ్రాంతి దినము ఏ రకమైన దినముగా ఉండాలి?
5. విశ్రాంతి దినము అనగానే అది ఉపవాస దినమైయుంటుందా?
6. దేవునియెడల మనము చూపే విశ్వాసమునకు విశ్రాంతి దినము ఒక పరీక్షయై యున్నదా?

**నేడు విశ్రాంతి దినమును గూర్చి నీకున్న అవగాహనను బట్టి నిర్గమ 16లో పేర్కొనబడిన విశ్రాంతి దినము సబ్బాతు దినముతో సమ ఉజ్జీగా ఉన్నట్లు కనిపిస్తుందా?**

**మంగళవారం** **మే 25**

## నిబంధనకు గురుతు

"ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినము నాచరింపవలెను. అది నిత్యనిబంధన. నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లపుడును గురుతైయుండును. ఏలయనగా ఆరు దినములు యెహోవా భూమ్యాకాశములను సృజించి యేడవ దినమున పని మాని విశ్రమించెనని చెప్పుము" (నిర్గమ 31:16,17).

"పరిశుద్ధ లేఖనములలో నాలుగు సార్లు విశ్రాంతి దినమును (సబ్బాతు) ఒక గురుతుగా నియమించబడినదని పేర్కొనడం జరిగింది (నిర్గ 31:13,17; యెహెజ్కేలు 20:12,20) ఒక గురుతు అనగానే ఏదో ఒక దానికి మారుగా సహజముగా ఉన్నట్లు కనిపించే ఒక చిహ్నము కాదు. ఉదా: పిడికిలి అనగానే బలం లేక శక్తికి సూచించును. కాని "గురుతు" చిహ్నమువలె ఒకదాని వంటిదికాదు. బైబిలులో విశ్రాంతిదినము (సబ్బాతు) ఒక గురుతుగా ఒక వస్తువుకి లేక ఒక విషయానికి వెలుపల సంకేతముగా పనిచేయుచు ప్రత్యేక వర్తమానమును తెలియజేస్తుంది. ఉదా: విశ్రాంతి దినము ఒక నిబంధనకు గుర్తు. ఆ గుర్తులో ఉన్నదేదియూ ప్రత్యేకించి నిబంధనతో సంబంధించినదేదియు ఉండదు. అయితే

నిబంధన చేసుకొనిన నీకు, నాకు మధ్యన తరతరములు సబ్బాతు ఒక గుర్తుగా ఉంటుంది. అనగా ఇరు వర్గాలు ఒకే విషయములో అంగీకరిస్తున్నారనియు ఈ గుర్తు కూడా వారిరువురు పాటించువారై యున్నందున అది ఆ నిబంధనకు గుర్తుగా ఎంచబడినది" (నిర్గమ 31:3) దేవుడు చెప్పెను.

**విశ్రాంతి దినమును ఒక నిబంధనకు గుర్తుగా దేవుడు ఎందుకు ఉపయోగించుకున్నాడు? దేవునితో కలిగియున్న రక్షణ బాంధవ్యమునకు సబ్బాతును సరియైన చిహ్నముగా వాడుకొనుటకు దానిలో ఏమున్నది? నిబంధనలో ఒక ముఖ్యమైన కోణం ఏమిటంటే, మనము కృప ద్వారానే రక్షింపబడుచున్నామనియు, క్రియలు మనలను రక్షింపనేరవని గుర్తించుకుంటూ దేవునితో మనకున్న బాంధవ్యమునకు సబ్బాతు ఏవిధముగా ఒక మంచి గురుతైయున్నది? (ఆది 2:3; హెబ్రి 4:1-4).**

కృపా నిబంధనకు ఒక గురుతుగా విశ్రాంతి దినము ఎన్నిక చేయబడుటలో ఉన్న ఆకర్షణ ఏమిటంటే, వందలాది సంవత్సరాలు యూదులు సబ్బాతు అనగానే మెస్సీయా ద్వారా విమోచన పొందుదుమని అర్థము చేసుకున్నారు. మెస్సీయా ద్వారా రక్షణ పొందుదుమనే విషయాన్ని పూర్వానుభవమునుబట్టి వారు విశ్రాంతి దినములో చూచారు. కృప ద్వారా రక్షణ కలుగుతుందని అర్థము చేసుకున్నారు కాబట్టి నిబంధన అనునది కృపకు సంబంధించినదై యుందని అర్థము చేసుకున్న దాన్ని బట్టి విశ్రాంతి దినము విమోచనము మరియు నిబంధన ఈ మూడింటి మధ్య ఉన్న సంబంధము స్పష్టము చేయబడినది (ద్వితియో 5:13-15) ఆ విధముగా సామాన్యమైన అభిప్రాయమునకు భిన్నముగా సబ్బాతు దేవుని యొక్క రక్షణార్థమైన కృపకు ఒక గురుతైయున్నది. అది క్రియల మూలముగా రక్షింపబడుదుమనుటకు అది గురుతుకాదు.

**విశ్రాంతి దినమున "విశ్రమించుట" అనే భావమును, నీవెట్లు అర్థము చేసుకుంటున్నావు? ఆ దినమున నీవెట్లు విశ్రమిస్తావు? వేరే దినములలో వలె కాకుండా అది ఒక గురుతైయున్నదనుటకు వీలుగా ఆ దినమున నీవేమి చేస్తావు? నిన్ను ఎరిగిన వారిలో ఎవరైనా నీ జీవితము చూచి విశ్రాంతి దినము నిజముగానే నీకు ప్రత్యేకమైన దినమని చూడగలుగుదురా?**

బుధవారం **మే 26**

## పరిశుద్ధపరచబడిన వారు అనుటకు గురుతు

"ఇశ్రాయేలీయులతో నిజముగా నేను నియమించిన విశ్రాంతి దినములను ఆచరింపవలెను. మిమ్మును పరిశుద్ధపరచు యెహోవా నేనే అని తెలిసికొనునట్లు అది మీ తరతరములకు నాకును మీకును గురుతగును" నిర్గమ 31:3.

గంభీరమైన విశ్రాంతి దిన వర్తమానము నిర్గమ 31:12-17లో ఉన్నది. దాని తరువాత మందిర నిర్మాణమునకు సంబంధించిన వివరములను మరియు గుడారపు సేవలను ఏర్పాటు చేయుటలో దేవుడు వారికి నిర్దేశించెను (నిర్గమ 25:1; 31:11).

సబ్బాతు దినము దేవునికిని మరియు తన ప్రజలకు మధ్య ఒక గురుతుగా ఉన్నదని మొదటిసారి చెప్పబడెను. విశ్రాంతి దినము ఒక గురుతుగా కనిపించేది. బాహ్యముగా మరియు శాశ్వతముగా ఉండే విధముగా దేవుడు నియమించాడు. పైన పేర్కొనబడిన వాక్యములలో ఆసక్తికరమైన విషయాలు విశ్రాంతి దినమును గూర్చి బయలుపర్చబడెను. ఇందులో రెండు నూతన భావాలను కలిపి చూపించుట జరిగింది.

1. విశ్రాంతి దినమున జ్ఞానమునకు ఒక గురుతైయున్నది.

2. విశ్రాంతి దినమున పరిశుద్ధ పరచబడిరి అని వివరించే ఒక గురుతుగా ఉన్నది.

జ్ఞానమునకు సంబంధించి ఆ గురుతును గూర్చి పరిశీలించండి. హెబ్రీయులు అవగాహన ప్రకారము జ్ఞానము అనగా దానిలో మేథా సంబంధమైన, వివేకమునకు సంబంధించి, భావావేశపూరితమైన విషయాలు ఇమిడి ఉంటాయి. ఒక వ్యక్తిని ఏదైనా విషయములో చేర్చినపుడు "తెలుసుకొనుట" అంటే ఒక సామాన్య భావములో చూచుటకన్నా అతనితో అర్ధవంతమైన బాంధవ్యము కలిగి యుండుట ద్వారా నిజముగా తెలుసుకొనుటకు అవకాశం లభిస్తుంది. ఆ విధముగా దేవుని గూర్చి తెలుసుకొనుటకు అనగా ఆయనతో సరియైన బాంధవ్యము కలిగి యున్నపుడు - ఆయనను సేవించుట" (1 దినవృ 28:9). ఆయనకు భయపడుట (యెషయ 11:2,3). ఆయనను నమ్ముట (యెషయ 43:10) ఆయనను ఆశ్రయించుట మరియు నమ్ముకొనుట (కీర్తన 9:10) మరియు ఆయన నామమును బట్టి పిలుచుట (యిర్మి 10:25) వంటి విషయాలన్నియు సాధ్యమవుతాయి.

**పై వచనాలను మరొకసారి చూడండి. దేవుని గూర్చి తెలుసుకొనుట అంటే ఏమిటో అర్ధము చేసుకొనుటకు ఈ వాక్యాలు మనకు ఏవిధంగా సహాయపడును?**

-----------------------------------------------

-----------------------------------------------

దేవుడు తన ప్రజలను పరిశుద్ధ పరచును అని చెప్పుటకు సబ్బాతుకు ఒక ప్రత్యేకమైన పాత్ర ఉన్నది (లేవి 20:8తో పోల్చి చూడుడి) మరియు వారిని ప్రతిష్ఠిత జనముగా చేయును (ద్వితియో 7:6).

పరిశుద్ధ పరచుట అనగా దేవుని యొక్క విమోచన ప్రేమతో ఆయన మన యెడల పనిచేయుట అనే భావమును ఇస్తుంది (లేవి 20:8) దేవుడు పరిశుద్ధ పర్చువాడనే జ్ఞానమును ఒక సబ్బాతు గురుతుగా విశదీకరిస్తుంది. దేవుడు లోకమునకు సృష్టికర్త అని సబ్బాతు ప్రచురపరుస్తుంది" -ఎలెన్ జి వైట్ సంఘమునకు సాక్ష్యములు సంపుటి 8, పుట 350.

**విశ్రాంతి దినమును గూర్చి మరియు పరిశుద్ధ పర్చే పద్ధతిని గూర్చి ఆలోచించండి. విశ్రాంతి దినాచారమునకు అందులో ఉన్న పాత్ర ఏమిటి? మనలను పరిశుద్ధపర్చుటకు విశ్రాంతి దినమును ఆచరించే మన అనుభవమును దేవుడు ఏవిధముగా వాడుకుంటాడు?**

గురువారం మే 27

## విశ్రాంతి దినమును జ్ఞాపకముంచుకొనుట

"విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము" (నిర్గమ 20:8).

మానవ జాతి పూర్వము మరియు ఇప్పుడూ ఒక గురుతుగా విశ్రాంతి దినమును జ్ఞాపకముంచుకొనవలసియున్నారు. "గుర్తుంచుకోండి" అనే మాటను అనేక విధాలుగా ఉపయోగించవచ్చు. మొదటగా "గుర్తుంచుకో" అనగా వెనుకకు తిరిగి లేక గత కాలములోనికి తిరిగి చూచుకో అనే అర్ధము అందులో ఉన్నది. మన పాఠము సందర్భముగా "గుర్తుంచుకో" అనే మాట విశ్రాంతి దినము మనకు సృష్టి ఆజ్ఞను చూపిస్తున్నది. ఆరు దినముల సృష్టి ముగించిన తరువాత ఏడవదినమును విశ్రాంతి దినముగా దేవుడు ఏర్పాటు చేసి, ఆ దినమున ప్రత్యేకముగా మనము ఆయనతో సమిష్టిగా గడుపుటకు వీలు కల్పించెను.

"జ్ఞాపకముంచుకో" అనగా ప్రస్తుతమునకు (వర్తమాన కాలమునకు) కూడా ఆ మాట యొక్క అర్ధము వర్తిస్తుంది. విశ్రాంతి దినమును మనము జ్ఞాపకముంచుకొనుటయే గాక (నిర్గమ 20:8) దానిని ఆచరించవలసియున్నాము (ద్వితియో 5:12 చూడుడి). ఆ విధముగా నేటికి కూడా దాని ప్రాధాన్యతమనకున్నది.

చివరిగా విశ్రాంతి దినము మనలను భవిష్యత్తువైపు చూచే విధముగా సహాయపడుతుంది. ఎవరైతే విశ్రాంతి దినమును ఆచరించుటకు జ్ఞాపకముంచుకుంటారో అటువంటి వారికి మేలుకరమైన దీవెనలు భవిష్యత్తులో కూడా విశ్రాంతి దినమునకు ప్రభువునైన దేవుని యొద్ద నుండి మెండుగా లభించును. అటువంటి వారు ప్రభువునందు నిలకడగా ఉండి నిబంధన బాంధవ్యములో కొనసాగుదురు. ఆ విధముగా విశ్రాంతి దినము దేవునికి మరియు మానవ జాతికిని మధ్య ఏర్పడిన నిబంధన బాంధవ్యము మరింత బలపడుటకు సహాయపడుతు దాని ఔన్నత్యమును లేక ప్రాధాన్యతను పెంపొందించుకుంటుంది.

"సృష్టిని మరియు దాని సృష్టికర్తను గుర్తుంచుకోవడము" వలన దేవుని యొక్క కృప కలిగిన రక్షణ కార్యమును దేవుని ప్రజలు గుర్తించుకున్నట్లవుతుంది. (ద్వితి 5:14,15లో ఐగుప్తు దేశము నుండి తన ప్రజలను ఏవిధముగా రప్పించెనో గుర్తుంచుకొనుటకు విశ్రాంతి దినమును ఒక గురుతుగా ఏర్పాటు చేసినట్లు గానే దేవునియందు రక్షణ కలుగుననే విషయాన్ని

కూడా విశాంతి దినము గుర్తు చేస్తుంది) సృష్టించుట మరియు తిరిగి సృష్టించుట దేవునికి చెందిన కార్యములైయున్నవనుటకు విశ్రాంతి దినము ఒక గురుతైయున్నది.

**విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుట ద్వారా మనము దేవుని ప్రజలమైయున్నామని చూపించుకొనుచున్నాము. ఆజ్ఞలను అనుసరించి జీవించుచున్న ప్రజలమని మనలను వేరు చేసి చూపించుట ద్వారా, విశ్రాంతి దినమును ఆచరించుచున్నామని దాని అర్ధమైయున్నది. ఆజ్ఞలను గైకొనేవారు దేవునికి, సాతానుకు మధ్య పరలోకములో ప్రారంభమైన గొప్ప పోరాటములో దేవుని పక్షమున ఉంటారు" – ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు, పుస్తకము 2, పుట 160.**

**పై వాక్యమును బట్టి మిగిలిన ఆజ్ఞల విషయమై ఏమైనప్పటికి విశ్రాంతి దినమును జ్ఞాపకముంచుకొని దానిని గైకొనుట వలననే మనలను ఆజ్ఞలను గైకొనే ప్రజలమని వేరు చేసి పిలుచుచున్నారా?**

**శుక్రవారం** **మే 28**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, ఎస్‌డిఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 7, పుటలు 968–970 "విశ్రాంతి దినమును ఆచరించుట", సంఘమునకు సాక్ష్యములు సంపుటి 6, పుటలు 349–351, ఎఱ్ఱ సముద్రము నుండి సీనాయికి 'పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 295–297 చదువుడి.

పది ఆజ్ఞలు దేవునికిని – మానవునకు మరియు మానవునికి–మానవునికి మధ్య ఉండవలసిన బాంధవ్యమును మరియు సమగ్రమైన మరియు మౌలికమైన వివరణను ఇస్తున్నాయి. విశ్రాంతి దినమునకు సంబంధించిన ఆజ్ఞ, పది ఆజ్ఞలకు కేంద్రముగా ఉన్నది. ప్రభువుని గూర్చి సాక్ష్యమిచ్చుచు, విశ్రాంతి దినమునకును ప్రభువైయున్నాడని చూపించుట ద్వారా, విశ్రాంతిదినము ప్రభువు యొక్క అధికారమును మరియు ఆయన సృష్టి యంతటికి యజమానియై యున్నాడని తెలియజేయుచున్నది. 1.యెహ్‌వె (ప్రభువు) సృష్టి కర్తయు (నిర్గమ 20:11; నిర్గమ 31:17) మరియు 2. ఆకాశములు, భూమి మరియు సముద్రములు వాటిలోని సమస్తమునకు ఆయన అధికారి మరియు యజమాని అని వివరించుచున్నది (నిర్గమ 20:11; 31:17తో పోల్చి చూడుడి).

పై రెండు విషయాలు అంతర్జాతీయముగాను, సమీప తూర్పు దేశములలోను అధికారమును యాజమాన్యమును వివరించు ముద్రలున్నట్లు దేవుని యొక్క అధికారమును మరియు యాజమాన్యమును విశ్రాంతి దినము ఆజ్ఞ ఒక ముద్రగా వివరించుచున్నది.

ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారు దేవుని యొక్క ముద్ర కలిగిన వారిని (విశ్రాంతి

దినమును ఆచరించేవారు) వేరొక దినమును విశ్రాంతి దినముగా ఆచరించే వారి మధ్య ఉన్న తేడాను విశ్రాంతి దినము వివరిస్తుంది. దేవుడు విశ్రాంతి దినమును ఆయన విశ్రాంతి దినముగా పేర్కొనెను (నిర్గమ 31:13,17).

దేవుని ముద్ర ఎవరి నొసటి మీద ఉండాలని కోరుకుంటారో అటువంటి వారు పది ఆజ్ఞలలో నాల్గవ ఆజ్ఞయైన విశ్రాంతిదినమును ఆచరించవలెను" -ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానము. ఎస్‌డి ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి7, పుటలు 980, 981.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. లేవి కా 19:30 చదువుడి. గుడారము లేక మందిరము ఏవిధముగా విశ్రాంతి దినముతో సంబంధము కలిగియున్నదో గమనించండి. ఇంతవరకు మనము నేర్చుకున్న దానిని బట్టి సబ్బాతు దేనికి గురుతైయున్నదో తెలుసుకున్నాయి కాబట్టి ఎందువలన ఆ రెండింటి మధ్య ఏర్పడిన సంబంధమునకు అంత అర్థము ఏర్పడినది?

2. నిన్ను నీవే ప్రశ్నించుకో! విశ్రాంతి దినమును ఆచరించుట ద్వారా ప్రభువుతో నేను నడచుటకు అవసరమైన బలముచేకూరినదా? లేని యెడల ఏ మార్పులను నీవు తీసుకొనవలసియున్నావు?

## పాఠము యొక్క సారాంశము

విశ్రాంతి దినము ఒక నిబంధన గురుతైయున్నది. అది రక్షణ ప్రణాళిక లక్ష్యం నెరవేర్పు కొరకు భవిష్యత్తువైపు చూచే విధముగా సహాయపడుతుంది. అది పూర్వము జరిగిపోయిన సృష్టివైపు మన దృష్టిని పెడుతుంది. మరియు అది కృపా నిబంధనకు గురుతుగా దేవుడు సమస్తమును నూతన పరచబోవు నూతన సృష్టివైపు మనము చూచే విధముగా సహాయపడుతుంది.

❖❖❖